# కడుపుతీపి

కొమ్మూరి హైమవతి

ఆటో అలికిడికి కాఫీ తాగుతున్న సారథి చేతిలో కప్పుని టేబుల్ మీద పెట్టి గబగబ బయటికి వచ్చాడు. గేటు తీసుకొని లోపలకి వస్తున్న చెల్లెల్ని, మేనగోడల్ని చూసి పున్నమి చంద్రునిలా వికసించింది అతని ముఖం.

ఆప్యాయతగా "ఏమ్మా! కులాసా... వెతికే రకం... నేనొచ్చిన పనిని పస కట్టాడంటే.... అంతే సంగతులు..." లోలోపల అనుకుంటూ పైకి మాత్రం "టెన్త్ పరీక్షలు దగ్గరకొచ్చినవి కదా! రెండు రోజుల భాగ్యానికి ఊరికే తిరగడ మెందుకులే అన్నారు" అంది సంజాయిషీగా.

అప్పుడే బైట నుండి వచ్చిన రవి మేనత్తను చూసి సంబర పడిపోతూ "అమ్మయ్య. వచ్చావా అత్తయ్యా! థాంక్స్ గాడ్! నాన్నకి పని తప్పించావు... "మేనల్లుడి మాటలు అర్థంకాక వదినగారి వంక చూసింది ఏమిటన్నట్టు.

"మీ అన్నగారినే అడుగు..." అంది సరస్వతి చిర్నవ్వుతో.

సారథి ఇబ్బందిగా కదులుతూ "అప్పే



బావగారు రాలేదా?" అంటున్న అన్నగారి ప్రశ్నకు జవాబుగా "రాలేదన్నయ్యా! ఆఫీస్‌లో కొంచెం వర్క్ ఎక్కువుందట... ఏమనుకోవద్దని చెప్పమన్నారు" లోపలికి నడుస్తూ అంది.

"పోనీ రాజేష్‌నన్నా తీసుకు రావలసింది..." మంచినీళ్ళు ఇస్తూ అంది ఆమె వదిన సరస్వతి పావని ఉలిక్కిపడింది ఆ మాటకి. "అమ్మో! ఇంకేమైనా ఉందా..! వాడసలే సిసింద్రీ. తీగె కనపడితే డొంక ఎక్కడుందా అని

ఏం లేదమ్మా! మొన్న తుఫానుకి లెటర్స్ సరిగా అందుతున్నాయో లేదోనని కొంచెం డౌటు... అమ్మాయి పెళ్ళి తర్వాత అయిదేళ్ళకు మళ్ళీ జరుగుతున్న వేడుక ఇదేకదా! ఒక్కగానొక్క ఆడపడుచువి.... నువ్వు లేకుండే ఎలా! అందుకే ఈ పూట రాకపోతే రాత్రికి నేనే బయలుదేరదామనుకుంటున్నాను..." అన్నగారి అభిమానానికి కళ్ళు చెమర్చాయి పావనికి.

నయం! ఎలాగో భర్తను బ్రతిమిలాడి ఈ పూటే రావడం మంచిదయింది. అనవసరంగా అన్నయ్య హైరానా పడేవాడు అనుకుంది మనసులో.

"మామయ్యా. రావేమి రాలేదేమి అత్తయ్యా..." అంటున్న రవి తల్లి చాటు నుండి తొంగి తొంగి చూస్తున్న మరదల్ని చూసి "అరే! సరిత కూడా వచ్చిందా...! బీరకాయలా ఉండేది పొట్లకాయలా సాగిపోయిందే..." అన్నాడు ఆటపట్టిస్తూ.

చటుక్కున అంది సరిత "నువ్వు మాత్రం సొరకాయలా లేవూ..." అంటూ. పొడవే అయినా బొద్దుగా ఉండడం వల్ల కొంచెం పొట్టి అనిపిస్తాడు రవి.

"తప్పమ్మా! బావని అలా అనకూడదు..." వారిస్తున్న మేనత్తను చూసి చిన్నగా నవ్వాడు రవి "పోన్లే అత్తయ్యా! బావని నన్ను కాకపోతే ఎవర్నంటుంది... నాకుంది అదొక్కటే మరదలు కదా! ఎవర్ని ఏడిపిస్తాను..." అన్నాడు తనేమి నొచ్చుకోనట్టు.

తన కూతుర్ని చేసుకోవాలని అన్నగారింటిల్లిపాదికి ఉందని తెల్సు... తనకీ ఇష్టమే... కానీ భర్త మనసే తెలియదు. గతానుభవాల దృష్ట్యా సరిగా ఊహ తెలియకుండానే పెళ్ళి చేస్తారో... లేక చదివించి ఏ పద్దెనిమిది ఇరవైకి చేస్తారో! మొదటిదైతే మాత్రం కష్టమే. పూర్తిగా చదువైపోకుండా, ఏ జాబ్ లేకుండా పెళ్ళి చేయడానికి అన్నయ్య వాళ్ళు ఒప్పుకుంటారా!.... అయినా ఎప్పుడో సంగతి ఇప్పుడెందుకులే.... అప్పటికి ఎలా జరగాల్సుంటే అలా జరుగుతుంది–

మనసుని అదుపులోకి తెచ్చుకొని "జలజేది వదినా...!" అంది చుట్టూ చూస్తూ. "గదిలో ఉంది వెళ్ళు పావనీ! ఈ లోపల నేను టిఫిన్ సంగతి చూస్తాను..." అంటూ వంట గదిలోకి నడిచింది సరస్వతి. రవి కూడా బైటకి వెళ్ళడానికి రెడీ అయి "అత్తయ్యా! నేను చదువుకోవడానికి మా ఫ్రెండ్ రూమ్‌కి వెళ్తున్నాను. ఎక్కువ సేపు మాట్లాడలేదని ఏమనుకోవద్దు..." అంటూ వెళ్ళిపోయాడు గబగబ.

గదిలోకి నడిచింది పావని కూతురితో. ఒళ్లాడక పాలిపోతున్న జలజ మేనత్తను చూసి పలకరింపుగా నవ్వింది కూర్చోమంటూ. నడుముకి కట్టు, తలకు గుడ్డ, తాంబూలంతో ఎర్రబారిన పెదవులు, సిండైన చనుకట్టుతో కొంచెం బిగుతుగా ఉన్న జాకెట్టు – ఒక విధమైన మాతృత్వపు అందంతో మెరిసిపోతున్న జలజస్థానంలో ఒక్క క్షణం తన కూతుర్ని ఊహించుకున్న పావని కళ్ళు ఆర్ద్రమయ్యాయి క్షణకాలం. వెంటనే తేరుకొని పక్కకు తిరిగి కళ్ళు ఒత్తుకొని కబుర్లు చెప్పసాగింది మేనకోడలితో.

మర్నాడు బారసాల అయిపోయి సాయంత్రానికి ఏటుబంధువులు అటు వెళ్ళిపోగానే "అన్నయ్యా! నీతో ముఖ్యమైన విషయం మాట్లాడాలి" అంటూ చుట్టూ చూసింది కూతురక్కడుందేమోనని.

అది గమనించిన సరస్వతి బైట ఆడుకుంటున్నదని చెప్పడంతో తేలిగ్గా ఊపిరి పీల్చి తన చేతిలో అంతవరకు దాచిన లెటర్ని అన్నగారి చేతికిచ్చింది పావని. అప్పటికెన్నిసార్లో చదివినట్టుగా కొంచెం నలిగి ఉన్న ఆ లెటర్ని చదివేందుకు మడత విప్పిన సారథి కళ్ళు ఆందోళనగా ముడుచుకున్నాయి దానిలోని మేటర్కి. భర్త వెనుకగా తను కూడా చదివిన సరస్వతి మనసులో విషాదం చోటు చేసుకుంది.

"మరి ఇప్పుడేమి చేద్దామనుకుంటున్నావు?" చెల్లెల్ని అడిగాడు అయోమయంగా.

"దాన్ని ఎలాగో అక్కడ నుండి తీసుకొచ్చి ఇక్కడ దగ్గర్లో ఏదైనా చిన్నరూమ్ మాట్లాడు.... తర్వాత నాకు లెటర్ రాసి పిలు చూసుకొని వస్తాను..." అన్నగారి కళ్ళల్లో సంశయాన్ని నివృత్తి చేస్తున్నట్టుగా "మీ బావగారికి తెలియకుండా నేనెలాగో చూసుకుంటాను. కన్నకూతురు ఆ

## జితేంద్ర పంక్చ్యువాలిటీ



అందరిలా కాకుండా జితేంద్ర ఖచ్చితంగా, సమయం తప్పకుండా షూటింగులకు హాజరవుతారట. చెప్పిన సమయానికి మేకప్ రూంలో వుండిపోతారు. షూటింగ్ విరామ సమయంలో భార్యతో బాతాఖానీ కొడుతుంటారు. తప్ప ఇతరుల్లాగా మరొకరితో చెట్టాపట్టాలేసుకొని తిరగరు. కారణం భార్య కూడా షూటింగ్‌కు వస్తుంది. ఇంకొకళ్లతో తిరగడానికి ఎలా కుదురుతుంది. కాని జితేంద్ర మరో అమ్మాయితో తిరుగుతుంటాడని భార్య మాత్రం చెప్తుందట. సినిమా వాళ్ళకు ఆమాత్రం "స్వేచ్ఛ" తప్పదు కదా!

రకంగా కష్టాల్లో కుమిలి పోతుంటే నా తల్లి మనసెలా ఊరుకోగలదు! ఈ ఒక్క ఉపకారం చేసి పెట్టన్నయ్యా..." దీనంగా ఉన్న చెల్లెలి ముఖం చూసి దైవ నిర్ణయం ఎలా ఉంటే అలా జరుగుతుందనుకొని తలూపాడు సారధి సరేనంటూ.

అతని అంగీకారం అంధకారంగా ఉన్న పావని మనసులో గోరంత దివ్వెను వెలిగించినా, ఇంకో సమస్యను లేవనెత్తింది.

"వెళ్ళమనగానే సరిపోయిందా. ఈ గండం గడిచి గట్టెక్కాలంటే ఆరేడు వందలన్నా కావాలి. అసలే అన్నయ్య ఖర్చుల్లో ఉన్నాడు. ఈ మూడు నెల్ల నుండి అడగాలన్నా... ఎక్కడన్నా అప్పు తెమ్మన్నా భర్తకు తెలియకుండా తనెలా తీర్చగలదు అంత డబ్బు! అసలే ఆయనకి డబ్బు విషయంలో ప్రతి పైసా లెఖ్ఖ చెప్పాలి..."

పావని చూపులు అప్రయత్నంగా తన ఒంటి మీదున్న పట్టు చీరె మీదకు మళ్ళాయి. అదొక్కటే తనకుంది. పెళ్ళప్పటి చీరె అప్పట్లో భర్తకు బాగా జబ్బు చేసి అమ్మాల్సొచ్చింది. అప్పుడొచ్చే చాలీచాలని జీతాలతో తర్వాత పరిస్థితి కొంచెం మెరుగుపడినా అదిగో ఇదిగో అని ఆయన కొనేసరికి పదిహేనేళ్ళు పట్టింది. కొని రెండేళ్ళ

## కడుపు తీపి

యిందేమో! కొన్నప్పుడు పదిహేను వందలున్నా ఇప్పుడు ఏడెనిమిది వందలొస్తే గొప్పే అదీ రెండు, మూడుసార్లు కంటే కట్టలేదు కాబట్టి.

అప్పుడు కట్టుకున్నవాడి కోసం... ఇప్పుడు కన్నకూతురి కోసం... అయినా మనిషి కంటె అదెక్కువటలే! చెల్లెలి నిర్ణయం సారథికి కొంచెం బాధ కలిగించినా ఆ పరిస్థితులలో అంత కంటె మార్గం కనిపించలేదు.

"ప్రస్తుతానికి తన దగ్గర కూడా అంత డబ్బు లేదు. కూతురి కోసం తనే అప్పు చేయాల్సొచ్చింది. ఇప్పుడైనా ఎక్కడన్నా ట్రై చేస్తే దొరకొచ్చు కానీ చెల్లెలు అందుకు ఒప్పుకోవడం లేదు కదా! ఆడపిల్ల చేత చీరె అమ్మించాల్సొస్తుంది..." మనసులో బాగా చింతించాడు.

అభిమాన పడుతున్న అన్నగారిని చూసి "నీ పరిస్థితులు నాకు తెలియవా అన్నయ్యా! నీ అభిమానం చాలు... అందులో ఖర్చుల్లో ఉన్న ఈ స్థితిలో నీకు మాత్రం ఎలా వీలవుతుంది! ఈ సాయం చెయ్యడమే నాకు గొప్ప వరం..." పావని ఆప్యాయంగా అంది.

"మరి బావగారు చీరె సంగతి అడిగితే...." అర్ధోక్తిగా ఆగిపోయాడు సారథి. "ప్రస్తుతానికి ఇక్కడ మర్చిపోయానని చెప్తాను. తర్వాతి తిప్పలు తర్వాత..." అన్నగారి అనుమానాన్ని తీర్చింది పావని.

* * * * *


దాదాపు ఇరవై రోజుల తర్వాత విజయవాడ నుండి లెటరొచ్చింది పావనికి. అదురుతున్న గుండెలతో ఆత్రుతతో చదివింది.

"ప్రియమైన చెల్లికి, మీ అన్నయ్య వ్రాయు క్షేమములు. పది రోజుల క్రితం మన మేనత్త మనవరాలు 'లావణ్య' ఇక్కడకు వచ్చినది. మొన్న వచ్చినప్పుడు చెప్పాను కదా ఈ మధ్యే పెళ్ళయిందని... నువ్వు బారసాలకు వచ్చావని తెలిసి కొంచెం ముందొచ్చి ఉంటే నిన్ను చూసేదాన్ని కదా అనుకుంది. అందరిని అడిగినట్లు చెప్పవలెను."

**"అమ్మయ్య తను చెప్పినట్లే వ్రాశాడు అన్నయ్య ఆయనకు అనుమానం రాకుండా. ఏమి చేస్తున్నదో తన చిట్టి తల్లి... గడిచిన మధుర క్షణాలను, బాధాకరమైన భావి జీవితాన్ని తలపోస్తూ కుమిలిపోతూ, తన కోసం కలవరిస్తూ ఉంటుంది. ఏ తల్లికి ఉండదు దుఃఖిస్తున్న తన బిడ్డను అక్కున చేర్చుకుని ఓదార్చాలని... కానీ ఏనాడైతే అది గడప దాటిందో ఆ రోజే చచ్చిన వాళ్ళతో జమచేసిన ఆయనకి కూతురి విషయం ఎలా చెప్పగలదు! అయినా ఆయన హృదయం కరుగుతుందనుకోవడం ఎడారిలో నీళ్ల కోసం వెతికినట్లే.... పైగా పెద్దవాళ్లను కాదని వెళితే అలాంటి శాస్తే జరుగుతుందని నొక్కి చెప్పడమే కాదు, తను సహాయం చెయ్యడానికి కూడా అవకాశం ఉండదు.**

ఇరవై రోజుల క్రితం కూతురు వ్రాసిన లెటర్‌లోని వాక్యాలు గుర్తుకొచ్చి హృదయం కలుక్కుమంది. లలిత... అదే తన కూతురు కన్నీళ్లతో ఎదుట నిలబడినట్లే ఉంది.

"అమ్మా! సం. తర్వాత నేను వ్రాస్తున్న మొదటి లెటర్ ఇదే... రాసే అవసరం రాకూడదనుకున్నాను. కానీ విధి



# అమితాబ్‌కు గోవింద కితాబు



గోవింద- అమితాబ్ బచ్చన్ అభిమానిగా మారాడట. మా కంటే కూడా చాలా హుషారుగా బచ్చన్ పని చేస్తాడని అంటున్నాడు గోవింద. అమితాబ్ ఏదైనా సవాల్‌గా తీసుకొని పని చేస్తారని, యింత వయసులో కూడా ఆయన చురుకుగా పని చేయటం చూస్తుంటే మాకెంతో సిగ్గుగా వుందని అంటున్నాడు.

"తేరీ పాయల్ మేరేగీత్" చిత్రంలో నటిస్తున్న గోవింద సరసన మీనాక్షి శేషాద్రి నటిస్తోంది. ఈమె అమితాబ్ అభిమాని. అందుకే తనతో నటించడానికి గోవింద ఒప్పుకున్నాడు. ఇదెక్కడి అభిమానమో మరి!

వైపరీత్యం రాసేలా చేస్తున్నది. ఇన్నాళ్ళ నుంచి నాన్న పెట్టే శాపనార్థాలే నాకు తగిలినట్లున్నాయి. ఇన్నాళ్ళకు సురేష్‌కి పర్మినెంట్ జాబ్ దొరికిందని ఆనందంతో గుడికి వెళ్ళి అర్చన చేయించి వస్తూండగా ఆటో యాక్సిడెంట్లో అత్తయ్య, సురేష్ అక్కడికక్కడే కన్నుమూశారు. నేను మాత్రం కొద్దిపాటి గాయాలతో బైటపడ్డాను. వాళ్ళతో నే నా జీవితాన్ని చాలించుదామనుకున్నా.... కానీ నా కడుపులో పెరుగుతున్న ఆయన ప్రతిబింబాన్ని తుంచే అధికారం నాకు లేదనిపించి, మొండి ధైర్యంతో ఇంట్లో వున్న చిన్న చిన్న వస్తువులు అమ్ముతూ ఇన్ని రోజులు కాలం గడిపాను. ప్రస్తుతం నాకు ఏడో నెల... అయినవాళ్ళు ఎవరూ లేకుండా ఈ పురుడు ఎలా గడుస్తుందో అని నాకు భయంగా ఉంది. ప్రసవం స్త్రీకి మరో జన్మ అంటారు. నాకేమైనా అయితే నా బిడ్డ అనాథ కాకూడదు... అందుకే అభిమానాన్ని చంపుకొని లెటర్ రాస్తున్నాను. ఒక్కసారి వస్తావు కదూ! నే చేసింది తప్పయితే నాన్నని క్షమించమని చెప్పమ్మా! అసహ్యించుకోవద్దని చెప్తావు కదూ! అమ్మా! నాన్న మనస్ఫూర్తిగా దీవించి పంపితే ఈ అనర్థం జరిగి ఉండేది కాదేమో అనిపిస్తుంటుంది ఒక్కోసారి... నన్ను ఆదరిస్తారా నాన్న!"

కూతురి గురించిన ఆలోచనలతో మనసంతా చేదు తిన్నట్టయ్యింది పావనికి. ఒక్కసారిగా వృద్ధాప్యం మన శరీరాలను ఆవహించినట్లనిపించింది.

అన్యమనస్కంగా పులుసు బదులు మజ్జిగ పోస్తున్న భార్యను చూసి భానుమూర్తి కనుబొమ్మలు ప్రశ్నార్థకంగా ముడిపడ్డాయి. తను చేసిన పనికి కంగారుపడిన పావని "బాగా తలనొప్పిగా ఉంది. పొరపాటున..." అతని చూపులను ఎదుర్కోలేనట్లు చప్పున తల వాల్చుకుంది.

"నెప్పిగా ఉంటే ఏదో రాసుకోవాలిగానీ ఇలా నా ఎదురుగా ఏదో కొంపలు మునిగిపోయినట్లు నీరసంగా ముఖం వేలాడేసుకొని కూర్చుంటే తగ్గుతుందా?"

మృదుత్వం ఏమాత్రం లేని ఆ మాటలు ఈ ఇరవై రెండేళ్ళ నుంచి కొత్త కాదామెకు. అది ఆయన తత్వంలే అని ఎంత సరిపెట్టుకున్నా అప్పుడప్పుడు మనసు చివుక్కుమనక మానదు. ఆయన సరిగుంటే తనతోనే ఈ బాధను పంచుకొని కొంచెం ఊరడిల్లేది!

ఆ రాత్రి ఎంతసేపటికి నిద్ర పట్టలేదు పావనికి. గత స్మృతులు వెల్లువలా ముంచెత్తాయి.

* * * * *

భానుమూర్తి చిన్నప్పటి నుంచి తన పిల్లల విషయంలో (మగపిల్లాడిని తప్ప) చాలా స్ట్రిక్ట్‌గా ఉండేవాడు. అవసరమైనంత వరకే తప్పితే భార్యతో కూడా మనసు విప్పి మాట్లాడేవాడు కాదు. బైట సర్కిల్‌లో 'మంచి కలుపుగోరు మనిషని' పేరున్న అతనిలో ఈ ద్వంద్వ ప్రవృత్తికి కారణం లేకపోలేదు.

అతనికి 12 సం. వయసులో టెన్త్ చదువుతున్న అతని అక్క తనకు ట్యూషన్ చెప్పే మాస్టర్‌ని పెళ్ళి చేసుకొని వెళ్ళి (లేచి) పోవడం పరువు, ప్రతిష్ఠలకు ప్రాణం పెట్టే కుటుంబంలో జన్మించిన అతని లేత మనసులో ఒక గా(మూ)ఢ నమ్మకాన్ని మొలకెత్తించింది.

ఆడవాళ్ళకు చనువిస్తే నెత్తి నెక్కుతారని, చదువుసంధ్యలు వాళ్ళల్లో స్వతంత్ర భావాల్ని రెచ్చగొడుతుందని పెద్దగా చదువుకోని పావనిని చేసుకోనడమే కాదు, ఆమెను అల్లంత దూరంలో నే ఉంచాడు.

నిజానికి పావని టెన్త్ పాసయింది. చదువు పట్ల అతనికున్న అయిష్టతను మధ్యవర్తుల ద్వారా తెలుసుకున్న ఆమె తండ్రి ఆ వంకతో వచ్చిన సంబంధాన్ని చేజార్చుకోవడం ఇష్టం లేక నాలుగు వరకే చదివిందని అబద్ధమాడాడు. అందుకే భర్త ఎదురుగా ఎప్పుడు ఇంగ్లీష్ పేపర్ పట్టుకోదు పావని. సెవెన్త్‌తో నే కూతురు లలితను స్కూలు మానిపించడం ఆమెకు విపరీతమైన బాధను కలిగించినా భర్తకు నచ్చ చెప్పడం 'చెవిటివాని ముందు శంఖమూదినట్లేనని' తెలుసు కనుక మౌనం వహించక తప్పలేదు.

మూడేళ్ళు ఇంట్లో ఖాళీగానే ఉంది

లలిత. ఆ సమయంలో వాళ్ళ పక్కింట్లో అద్దెకు దిగారు సుభద్రమ్మ వాళ్ళు. వాళ్ళాయన ఏదో షాపులో పద్దులు రాస్తుంటాడు. కొడుకు సురేష్ డిగ్రీ సెకెండియర్ చదువుతూ, రాత్రిళ్ళు ఆటో నడుపుతుండేవాడు. సుభద్రమ్మ పది మంది పిల్లలను చేర్చుకొని మిషన్ నేర్పసాగింది వేన్నీళ్ళకు చన్నీళ్ళలా కొంచెమన్నా ఉపయోగపడుతుందని సంసారానికి.

పావని ఎలాగో భర్తని బ్రతిమిలాడి మిషన్ నేర్చుకునేలా చేసింది కూతుర్ని. ఉన్న ఒక్క కూతురు పెళ్ళయి అత్తవారింటికి పోవడంతో ఆత్మీయు లంటూ ఎవరు లేక .పావని వాళ్ళతో అనుబంధాన్ని పెంచుకుంది సుభద్రమ్మ.

సాయంత్రం ఆరు నుంచి ఎనిమిది వరకు భానుమూర్తి ఇంట్లో ఉండడు కనుక ఆ టైమ్‌లో మనసు విప్పి మాట్లాడుకునే వాళ్ళు ఇద్దరు. అప్పుడప్పుడు లలిత కూడా పాల్గొనేది వాళ్ళ సంభాషణలో. కూతురు సరిత ఫర్వేదు కానీ కొడుకు రాజేష్ ఉన్నప్పుడు మాత్రం పెద్దగా మాట్లాడేది కాదు పావని సుభద్రమ్మతో ఏవో రహస్యాలు మాట్లాడు కుంటున్నారని కొడుకు భర్తతో ఏమి చెప్తాడో నని భయం.

ఆరు నెల్లు సాఫీగా గడిచాయి.

## కడుపు తీపి

హఠాత్తుగా భర్త పోవడం సుభద్రమ్మకి షాక్ కలిగించినా, కుటుంబం జరుగుబాటుకి మరింత ఎక్కువమందికి మిషన్ నేర్పటం తప్పలేదామెకి, తన దుఃఖాన్ని కూడా పక్కనపెట్టి. ఎక్కువ మంది అవడంతో రెండు బ్యాచీలుగా ఉదయం 11-1 వరకు, సాయంత్రం 5-7 వరకు చెప్పడం మొదలుపెట్టింది. పక్కనే కావడంతో లలిత సాయంత్రంపూట వెళ్ళేది.

ముందుగా ఎవరు ప్రొసీడ్ అయ్యారో కానీ స్వల్పకాలంలో నే ఇద్దరు ఒకరికొకరు చేరువయ్యారు. ఆ వయసులో ని ఆకర్షణ కొంత, మనసు విప్పి మాట్లాడుకొనే ఫ్రెండ్స్ లేక కొంత వాళ్ళిద్దరి మధ్య ఏదో బంధాన్ని ఏర్పరచింది. మాట్లాడడానికి ఇంట్లో కుదరదు కనుక చూపులతో నే సంభాషించుకునే వాళ్ళు. ఏడు నుంచి పిల్లలంతా వెళ్ళిపోయిన తర్వాత ఒక అరగంట ఏదొకటి మాట్లాడుతూ కూర్చునేది సుభద్రమ్మతో. ఆ టైమ్‌లో భర్త ఇంట్లో ఉండడు కనుక పెద్దగా అభ్యంతరం పెట్టేది కాదు పావని ఆపాటి స్వేచ్ఛ కూడా లేకపోతే ఎలా అని. తమ్ముడు రాజేష్ ఏ టైమ్‌లో ఆటలకు వెళతాడో తెలియదు కనుక అతనెప్పుడు వెళితే అప్పుడు ఎనిమిది లోపల అయితే పక్కింటికి వెళ్ళేది. సురేష్ కూడా ఎన్ని పనులున్నా 7 నుంచి 8 వరకు ఇంట్లోనే ఉండేవాడు.

త్వరలో నే వాళ్ళ మూగ మనసుల్ని పసికట్టిన సుభద్రమ్మ భయంతో వాళ్ళను హెచ్చరించింది- భానుమూర్తి తత్వం ఎలాంటిదో గ్రహించింది కాబట్టి. వాళ్ళకి మాత్రం తెలియకనా! వయసు వేడి.

సురేష్ గద్గదికంగా 'ప్రేమించడం తప్పు కాదనీ, అయినా చదువు అయిపోయి జాబ్ దొ రికేవరకు తమ ప్రేమ నలుగురిలో బైటపడేలా ఎన్నడూ ప్రవర్తించమని, అప్పుడప్పుడు లలితను కళ్ళార చూసే భాగ్యాన్ని కూడా దూరం చేయొద్దని ప్రాధేయ పడడంతో కడుపుతీపికి లొంగిపోయి ఈ విషయం పావనికి చెప్పకుండా మౌనం వహించింది.

దాదాపు రెండేళ్ళు గడిచాయి. సురేష్ డిగ్రీ పూర్తయి ఉద్యోగాల వేటలో పడ్డాడు. ఈ రెండేళ్ళ నుంచి భానుమూర్తి ఒకటి అరా సంబంధాలు చూసినా వాళ్ళ అదృష్టం కొద్దీ ఏవీ కుదరక పోవడంతో వాళ్ళ ప్రేమ విషయం బైటకు రాలేదు. చివరకు ఏదో సంబంధం కుదిరి లగ్నాలు పెట్టుకోబోవడంతో, తప్పనిసరిగా తమ ప్రేమ విషయం చెప్పాల్సొచ్చింది.


"చావా శివకోటి" సీరియల్

"డాక్టర్లొస్తున్నారు జాగ్రత్త"

త్వరలో ప్రారంభం!

# నీలం తండ్రి కోరిక

నీలం చిత్రరంగంలో గొప్ప తారగా వెలిగిపోతుంటే చూడాలని ఉందట తండ్రికి. ఆయన బాగా పేరుబడిన వజ్రాల వ్యాపారట. అందుకే తన కూతురు భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని యిద్దరు నిర్మాతలకు పెట్టుబడి పెట్టాడు చిత్ర నిర్మాణానికి. కేవలం పేరు కోసమే తాను చిత్రాల్లో నటించాలనుకుంటున్న నీలం మంచి వ్యక్తిత్వం గల పిల్ల అని గోవింద అంటున్నాడు. మరి ఆ పిల్ల మీద గోవిందకు అంత అభిమాన మేమిటో! ఆలోచించాల్సిందే!?



సుభద్రమ్మ భయపడినట్టుగానే కూతురి విషయం తెలుసుకోనందుకు భార్యని. తెలిసి ఊరుకున్నందుకు సుభద్రమ్మని. ప్రేమించుకున్నందుకు లలితని, సురేష్‌ని తిట్టినతిట్టు తిట్టకుండా దులిపేసాడు. 'తండ్రంటే అమిత భయమున్న లలిత ఈ విషయంలో మాత్రం సాహసించి అతనితో వెళ్ళిపోయింది వేరే ఊరికి. ఆ సం.మే కూతురికి మైనారిటీ తీరడంతో కేసు పెట్టడానికి కూడా కుదరలేదు భానుమూర్తికి. ఒక్క ఆర్నెల్లు ముందు తెలుసుంటే పెళ్ళి చేయడమో లేదా వాళ్ళు పెళ్ళి చేసుకోనుంటే మైనారిటీ తీరలేదని కేసన్నా పెట్టేవాడిని అనుకున్నాడు భానుమూర్తి మండిపడుతూ.

తన స్నేహితుడి సహాయంతో ఆటో ఒకటి అద్దెకు తీసుకొని, కొన్ని ఇళ్ళల్లో ట్యూషన్స్ ఏర్పాటు చేసుకొని, త్వరలో నే తల్లిని కూడా తనుంటున్న సత్తెనపల్లికి తీసుకువెళ్ళాడు సురేష్.

మళ్ళీ ఇన్నాళ్ళకు వచ్చింది లలిత దగ్గర నుంచి ఆమెకు లెటర్.

* * * *

నెలా పదిహేను రోజులు గడిచాయి. పావనికి కంగారెక్కువయింది. కూతురికి 9వ నెల కూడా వచ్చేసి ఉంటుంది. అంతా అన్నయ్య మీదే వదిలి పెట్టి వచ్చింది. తన కోసం కూతురు ఎంతగా ఎదురు చూస్తున్నదో! పైగా ఆ పురుడు విషయం ఒక్కసారి అన్నయ్య, వదినతో మాట్లాడి వస్తే తనకూ మనశ్శాంతిగా ఉంటుంది. తను వెళ్ళనంత మాత్రాన చూస్తూ వదిలేయరనుకో!

అయినా వెళితే బాగుంటుంది. విజయవాడ వెళ్ళే మార్గం కోసం అన్వేషిస్తుండగా తలవని తలంపుగా అక్కడ నుంచే లెటరొచ్చింది.

సారథికి పదిహేను రోజుల క్రితం టైఫాయిడ్ జ్వరం తగిలిందని, ప్రస్తుతానికి కులాసాగానే ఉన్నాడని, ఒక్కసారి చెల్లెల్ని చూడాలని తహతహగా ఉందని, వీలు చూసుకొని రమ్మనమని మరీ మరీ రాసింది పావని వదిన సరస్వతి.

ఈ మధ్యనే కదా వెళ్ళిందని భానుమూర్తికి మనసులో ఉన్నా బాగుండదని అయిష్టంగానే రాజేష్‌ని తోడిచ్చి పంపించాడు. ఆ టైమ్‌కి తల్లి ఇంట్లో ఉండడంతో కూతుర్ని వదిలిపెట్టి వెళ్ళమన్నాడు.

కొడుకు కూడా రావడంతో పావనికి గుండెల్లో రాయిపడ్డట్టనిపించింది. కానీ ఏ వంకతో ఆపడం! పైగా సెలవులు కూడాను... ఒక వైపు అన్నగారికి ఎలా ఉందోనన్న ఆదుర్దా మరో పక్క ఈ రూపేషైన కూతుర్ని చూడొచ్చు అన్న ఆనందంతో. డోలాయమానంగా ఉంది ఆమె మనసు.


వీళ్ళు వెళ్ళేసరికి అప్పుడే టిఫిన్ తిని హార్లిక్స్ తాగుతున్న సారథి సాదరంగా ఆహ్వానించాడు చెల్లెల్ని, మేనల్లుడిని. "అన్నయ్యా! ఎలా ఉంది?... "చెల్లెలి ముఖంలో ప్రస్ఫుటంగా కనిపిస్తున్న ఆందోళనను చూసి చిన్నగా నవ్వాడు. మరేం ఫర్లేదమ్మా! ఇప్పుడు బాగానే ఉంది. ఎందుకో నిన్ను చూడాలనిపించింది. మీ వదిన లోపలుంది వెళ్ళు" అన్నాడు మేనల్లుడిని తన పక్క కుర్చీలో కూర్చోపెట్టుకుంటూ.

ఆడబిడ్డను చూసి సరస్వతి తేలిగ్గా నిట్టూరుస్తూ "అమ్మయ్య. వచ్చావా! లలిత నీకోసం ఒకటే కలవరిస్తుంది. అందుకే వ్రాయాల్సొచ్చింది అలా... నీ కూడా ఎవరన్నా వస్తే నిక్షేపంలా ఉన్న మనిషిని చూస్తే అనుమానం వస్తుంది కదా! తనకు చన్నీళ్ళు పడవుగా...

# కడుపు తీపి

వరుసగా రెండు రాత్రులు చన్నీళ్లతో తలస్నానం చేసేసరికి దెబ్బకు జలుబు, జ్వరం పట్టుకున్నాయి..." లో గొంతుకతో వదినగారు చెప్పిన మాటలకి పావని మనసంతా అన్నగారి పట్ల కృతజ్ఞతతో నిండిపోయింది.

ఎప్పుడెప్పుడు వెళ్లి కూతుర్ని చూద్దామా అని ఆరాటంగా ఉంది పావనికి. కానీ సైంధవుడిలా పక్కన కొడుకున్నాడే! ఆమె సమస్యను అర్థం చేసుకొన్నట్లుగా రవి సినిమా నెపంతో రాజేష్‌ని మార్నింగ్ షోకి తీసుకు వెళ్లటంతో నిశ్చింతగా ఊపిరి పీల్చుకున్నారు ముగ్గురు.




వాళ్లటు పోగానే అన్నగారిని తొందర చేసింది కూతురి దగ్గరకు వెళదామంటూ అంతలోనే 'అమ్మా' అన్న పిలుపుతో చివ్వున వెనక్కి తిరిగి కన్నుల్లో ఆనందాశ్రువులు తొణికిసలాడుతుండగా 'లల్లీ! ఎన్నాళ్లకు చూశాను నిన్ను...' అంటూ హృదయానికి హత్తుకుంది కూతుర్ని. తల్లి ప్రేమలో మాధుర్యాన్ని అనుభవిస్తున్నట్లుగా పసిపాపలా తల్లి గుండెల్లో ఒదిగిపోయింది లలిత. ఆ దృశ్యాన్ని చూసి సారథి, సరస్వతి కళ్లు కూడా ఆర్ద్రమయ్యాయి.

తనని అపురూపంగా మంచం మీద కూర్చోబెట్టి "నువ్వెందుకొచ్చావమ్మా నడిచి.. నే వచ్చేవాన్నిగా..." చిరు కోపంగా అంటున్న తల్లిని చూసి లలిత చిన్నగా నవ్వింది.

"భలేదానివమ్మా! ఎంత దూరం... ఈ కొద్ది దూరానికే అలిసిపోతే జీవితమంతా ఒంటరిగా ఎలా నడవగలను?" అప్రయత్నంగా పాత జ్ఞాపకాలతో ఆమె కళ్లల్లో నీళ్లూరాయి.

ఆది గమనించిన సారథి "లలితా! అమ్మ వచ్చిందని ఎవరు చెప్పారు? రాత్రి ఏమన్నా కల గన్నావా ఏమిటి?" అన్నాడు చప్పున మాట మారుస్తూ. లలిత కూడా తేరుకొని తన దిగులుతో అమ్మను మరింత బాధపెట్ట కూడదనుకుంటూ పైట చెంగుతో కళ్ళు తుడుచుకుంది గబగబ.

పని టైమ్‌లో తప్పితే మిగిలిన సమయాల్లో బైట కూర్చుని ఎదురు చూస్తున్నాను నిన్నటి నుంచి... ఇందాకా ఆటో రావటం గమనించాను. అప్పుడే రాబోయి పక్కన తమ్ముడుండడంతో వెనక్కి తగ్గాను... రవి, వాడు ఎక్కడికో వెళ్లడం చూసి గబగబ వచ్చాను..." తమ్ముడితో మాట్లాడలేనందుకు ఆమెకు బాధగా ఉన్నా చేసేదేముంది!

దాదాపు ఒకటిన్నరదాకా తల్లీ కూతుళ్లను ఏకాంతానికి వదిలేసారు సారథి. అతని భార్య.

"పావనీ! పిల్లలొచ్చే టైమ్ అవుతుంది...." హెచ్చరిస్తున్న సారథిని చూసి "అవునమ్మా! మళ్లీ వాడొస్తే అనవసరంగా నీకు నాన్నగారితో మాటొస్తుంది..." కంగారుగా వెళ్లిపోవడానికి ఉద్యుక్తురాలయ్యింది లలిత.

పావని ఏదో విషయం గుర్తుకు వచ్చినట్లుగా "లలితా! ఒక్క నిమిషం కూర్చో... అన్నయ్యా, వదినా! మీరూ కూర్చోండి... ఒక ముఖ్య విషయం మాట్లాడాలి...." తను చెప్పబోయే విషయాన్ని మాటల రూపంలో ఎలా పేర్చాలో అని ఆలోచించింది ఐదు నిమిషాలు ఏకాగ్రతగా.

"అన్నయ్యా! నేను మళ్లీ ఎప్పుడొస్తానో నాకే తెలియదు. దాన్ని మీ జలజలాగే భావించి ఎలాగోలా గట్టెక్కించండి... నేను పేరుకే తల్లిని. ఇక నుంచి దానికి అన్నీ మీరే. దాన్ని కంటికి రెప్పలా కాపాడుతారు కదూ!" దగ్గరుండి ధైర్యం చెప్పాల్సిన స్థితిలో తను వెళ్లిపోవడం రంపపుకోత కోస్తున్నది ఆ తల్లి మనసుని.

సరస్వతి ఓదార్పుగా ఆడబిడ్డ భుజం తట్టింది. "నువ్వేమి దిగులుపడకు పావనీ! దగ్గరుండి జలజకెలా చేసానో అంతకంటె ఎక్కువగానే చూస్తాను లలితని.... ప్రసవించగానే ఏదో రకంగా నీకు తెలియజేస్తాములే..." ఆ మాటలు కొంచెం ఉపశమనాన్ని కలిగించాయి పావనికి.

"అన్నయ్యా! నువ్వు అభిమాన పడనంటే ఒక్క మాట..." సందేహిస్తున్న చెల్లెల్ని చూసి–

"చెప్పమ్మా! ఏమి చెయ్యాలి?" అన్నాడు ఆప్యాయంగా.

"ఇప్పటికి నువ్వు చేసింది, చేయబోయేది చాలన్నయ్యా! ఆర్థికంగా కూడా నిన్ను ఇబ్బంది పెట్టడం నాకిష్టంలేదు. అందుకని..." అన్నగారి ముఖంలోకి చూస్తూ చెప్పలేక తల కిందకు దించుకుని చెప్పింది.

"నా మెడలో గొలుసు రెండున్నర

సవర్చుంది. అయితే దాదాపు అయిదువేలు రావొచ్చు. రేపు హాస్పిటల్‌లో, ఆ తర్వాత బోలెడు ఖర్చులుంటాయి... ఒక రెండు వేలు అట్టిపెట్టి మిగిలింది వాడెయ్యాండి. ఈ లోపల ఆయన మనసేమన్నా మారుతుందేమో ప్రయత్నిస్తాను. మారితే అదృష్టమే... నా బిడ్డ నా కళ్ల ముందే ఉంటుంది. లేకుంటే ఆ డబ్బులతో ఒక మిషన్ కొని పెడితే తన పొట్ట తనే పోసుకుంటుంది. ఈ పేద తల్లి అంతకంటే ఏమి చెయ్యలేదు... దాని ఖర్మ ఎలాగుంటే అలా బతుకుతుంది''.

ఒక్కసారిగా ఆవేశం ముంచుకొచ్చి దుఃఖం వరదలా ఉప్పొంగింది పావనికి. లలిత తట్టుకోలేనట్టుగా ''నా వల్ల నీకెన్ని తిప్పలొచ్చాయమ్మా...'' అంటూ బావురుమంది తల్లిని చుట్టుకొని.

ఒక్క క్షణం శిలా ప్రతిమలా నిలబడిన సారథి, సరస్వతి చప్పున తెలివి తెచ్చుకొని ''ఊరుకో పావనీ! లలితా నువ్వన్నా చెప్పమ్మా మీ అమ్మకి. మళ్లీ రాజేష్ వచ్చాడంటే అనుమాన పడతాడు...'' అనడంతో గబగబ కళ్ళు తుడుచుకుంది పావని.

''అమ్మా! వెళ్లొస్తానమ్మా... మళ్లీ ఎప్పటికి చూస్తానో...'' చివరిసారిగా తల్లి రూపాన్ని మనసులో ముద్రించుకొని గోమాతను వదిలి వెళ్లలేని లేగదూడలా జాలి చూపులు చూస్తూ బరువుగా అడుగులు ముందుకు వేసింది లలిత.

''అన్నయ్యా! నేను ఈ రాత్రికే వెళ్ళిపోతాను. దాన్ని చూడకుండా ఇక్కడ ఉండలేను... అంటూ ఏదో గుర్తుకు వచ్చిన దానిలా ''వదినా! నీ దగ్గర ఏదన్నా సూట్‌కేస్, ఒక మాదిరి చీరెలు రెండు, రెండు మూడు లంగా, జాకెట్లు ఉన్నయ్యా?'' అంటూ అడుగుతున్న పావని వంక తెల్లముఖం వేసి చూశారు ఇద్దరు విషయం అర్థంకాక.

అవన్నీ ఒక సూట్‌కేస్‌లో పెట్టి రాజేష్‌కి కనిపించకుండా నువ్వు వేరే రిక్షాలో రా... కుదిరితే మా ఇద్దరి సీట్లు వేరువేరుగా ఉండేలా చూడు... బస్సు ఎక్కిన తర్వాత ఆ సూట్‌కేస్ నేను తీసుకుంటాను. ఇంటికి వెళ్ళిన తర్వాత ఏమి తెలియనట్టు రంగు వేరేగా ఉంటుంది కనుక సూట్‌కేస్ మారిపోయిందని ఏడుపు ముఖం పెట్టి వాళ్లకు నమ్మకం కలిగేలా ప్రవర్తిస్తాను... భద్రంగా ఉంటుందని మెళ్లో తాడు సూట్‌కేస్‌లో పెట్టానని చెప్తాను. పట్టు చీరె ఎటూ సూట్‌కేస్‌లో ఉంటుంది కదా.... రెండు ఒక్కసారే పోయినట్లుంటాయి''.


నవ్వింది తన ఐడియా ఎలా ఉందన్నట్టు ''ఏమిటి వదినా! అలా చూస్తున్నావు. బోసి మెడతో పుట్టింట్లోంచి వెళ్లకూడదనా... బస్సు ఎక్కిన తర్వాతే ఇస్తాలే అన్నయ్యకు... అన్నట్లు పసుపుతాడుకు కొమ్ము కట్టి రెడీగా ఉంచు... దారి మధ్యలో వేసుకుంటాను. ఎంత చెడ్డా భారత స్త్రీని కదా! బోసి మెడతో ఉండలేను... దిగబోయే ముందు మళ్లీ తీస్తాను. ఎందుకంటే నా సుపుత్రుడు అఖండుడు మధ్యలో పసుపుతాడు ఎలా వచ్చిందా అని పాయింట్ తీస్తాడు...'' ఏడ్వలేక నవ్వుతున్న చెల్లెలిని చూసి సారథి హృదయం బాధగా మూలిగింది.

''కడుపు తీపి ఎంతటి సాహసానికైనా వెఱవదని మరొక్కసారి నిరూపించావమ్మా'' అంటూ జోహార్లర్పించాడు ఆ తల్లి మనసుకి మనసులోనే.

○

## చిట్కాలు...

### ఇంట్లో ఫ్రిజ్ లేదా? నో ప్రాబ్లమ్




ఆపిల్స్ అంటే నోరు ఊరని వారు ఉండరు. కొనేటప్పుడు అరడజను లేక డజను కొంటే తక్కువ రేటుకి వస్తాయి. కాని నిల్వ చెయ్యడానికి అందరికీ ఫ్రిజ్ వుండదు గనుక ఒక దాని కొకటి తాకకుండా దూరంగా ఉంచితే వారం రోజుల వరకూ నిల్వ ఉండటమేగాక తాజాతనం తగ్గవు.

### బూజుపట్టకుండా ఉండాలంటే!...

నిమ్మకాయల్ని నారింజ పండ్లను ఒకే చోట నిల్వ ఉంచరాదు. అలా అయితే బూజు పడతాయి.





### లోపలి తొక్క తీయడం ఎలా?

బత్తాయికి పై పొర కాకుండా లోపల తెల్లని పొర ఉంటుంది. అది కొంచం బిగుతుగా తొనల్ని పట్టి ఉంటుంది. లూజుగా వీడిరావాలంటే ఐదు నుంచి ఏడు నిమిషాలు వేడి నీటిలో ఉంచాలి. అప్పుడు పై తొక్కతో పాటు తెల్లటి మీసోడెర్మ్ కూడా వచ్చేస్తుంది.

కె. వాణి ప్రభాకరి